Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, నవంబర్ 09, 2024 | సంపుటి - 20 | సంచిక 44 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

**విలేకరులు కావలెను**

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064

## తెలంగాణలో బిసి కులగణన

### నేటి నుంచి ఇంటింటి సర్వే

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీలో బీసీ కులగణన 9వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. నేటినుంచి ఇంటింటి సర్వే ద్వారా వివరాలు సేకరిస్తారు. దీనిపై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. కుల గణన చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటిని, కులాన్ని సర్వే చేసి.. ప్రజల ఆర్థిక స్థితి గతులు తెలుసుకుంటామని అన్నారు.

మిగతా 2లో



## ఇక యాదాద్రి కాదు..
# యాదగిరిగుట్టనే

### టిటిడి తరహాలో యాదగిరిగుట్ట బోర్డు
### అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ
### స్వామిని దర్శించుకున్న సిఎం రేవంత్ రెడ్డి

యాదగిరిగుట్ట : ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. 2లో



## మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు
## రేవంత్‌రెడ్డి శ్రీకారం

### సంగెం మూసీనది ఒడ్డున శివలింగానికి ప్రత్యేక పూజలు
### సిఎం వెంట నడిచిన పలువురు మంత్రులు

మూసీ పునరుజ్జీవన పాదయాత్రను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సంగెం లోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను మొదలు పెట్టారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు సుమారు 2.5 కి.మీ మేర పాదయాత్ర కొనసాగనుంది. 2లో

## సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురా రోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధాని మోదీ పోస్టుకు సీఎం రేవంత్ స్పందించారు. మీ విషెస్‌కు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కాగా, ముఖ్య మంత్రిగా తొలి పుట్టిన రోజును జరుపుకుంటున్న రేవంత్ రెడ్డి మరికాసేపట్లో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించు కోనున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం మూసీ పరీ వాహక ప్రాంతాల్లో పర్యటించి రైతులతో మాట్లాడుతారు. మూసీ పునరుజ్జీవ యాత్రను ప్రారంభిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు బహిరంగ సభలో పాల్గొంటారు.

## ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ

విచారణ 11కు వాయిదా వేసిన కోర్టు



## బీజేపీ తీరుతో దేశం సర్వనాశనం

రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు



2లో

## ములాకత్ రాజకీయాలతో
# రేవంత్ బిజీ

### కేటీఆర్‌తో రేవంత్ కాంప్రమైజ్ : బండి సంజయ్



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ.. రేవంత్‌తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు.**

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేడు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు. అందుకే కేటీఆర్‌ను అడ్డుకుంటున్నారన్నారు. ఆందోళనకారులు కూడా ఆలోచించాలన్నారు. 2లో



## కెటిఆర్‌కు మతి భ్రమించింది

### అందుకే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడు
### మరోమారు మండిపడ్డ మంత్రి పొంగులేటి

ఖమ్మం : పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడు తున్నాడని.. బాధ్యతా యుతమైన హోదాలో ఉన్న తమకు అతడి ప్రతి మాటకు స్పందిచాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి మరోసారి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన ఖమ్మం జిల్లాలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ లాగా తొండాట ఆడాలనే ఉద్దేశ్యం ఇందిరమ్మ ప్రభుత్వానికి లేదని అన్నారు. అమృత్ టెండర్లలో ఒక్క రూపాయి వర్క్ రాఘవ కన్స్ట్రక్షన్స్‌కు లేవని.. ఉంటే నిరూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తోన్న కేటీఆర్‌కి సిగ్గుండాలని ఘాటు విమర్శలు చేశారు. కేబినెట్ మంత్రికి ఎలాంటి పవర్స్ ఉంటాయో తెలియని కేటీఆర్ పదేళ్లు ఎలా పని చేసాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్టమని.. చిన్న దొరనైనా, పెద్దదొరనైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. మేఘా కృష్ణా రెడ్డి కంపెనీ లేదా ఇంకొక 2లో

## కనీసం ఒక్కరోజైనా నిర్బంధాలు లేకుండా పాలించండి

### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కనీసం మీరు పుట్టిన ఈ ఒక్క రోజైనా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు లేకుండా పాలన కొనసాగించాలని కోరుకుంటున్నానని చెప్పారు. సీఎం ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 2లో

## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

### మహాప్రచారంలో ప్రధాని మోడీ




నాసిక్ : కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని ప్రధాని మోడీ మరోమారు ఘాటుగా విమర్శించారు. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమని మోడీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝూర్ఖండ్.. ఇలా ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట కుంభకోణాలేనంటూ విరుచుకుపడ్డారు. ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనో భావాలను సైతం పట్టించుకోవన్నారు. 2లో

## కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో వంచన

### దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది
### మండిపడ్డ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్

హైదరాబాద్ : కాంగ్రెస్ నేతలు సామాజిక న్యాయం గురించి మాట్లా డడం విడ్డూరంగా ఉందని బిజెపి విమర్శించింది. వారి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికి మోడల్ అవుతుందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పడం విడ్డూరంగా ఉందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. 2లో

## నిరుద్యోగులపై సైబర్ నేరగాళ్ల వల

### ఉద్యోగాల పేరుతో భారీగా వసూళ్లు
### కంబోడియా తరలించి సైబర్ నేరాల ఉచ్చులోకి దింపేపని

హైదరాబాద్ : తెలంగాణలో సైబర్ క్రైమ్ నేరాల కోసం ఓ ముఠా నిరుద్యోగులకు వల వేసి కంబోడియా తరలిస్తుంది. కంబోడియాలో ఉద్యోగాల పేరిట చేర్చుకున్న తర్వాత వారిని 2లో

## తెలంగాణలో బిసి కులగణన

సర్వేలో అన్ని వివరాలు పొందు పరుస్తామని.. సర్వ రోగ నివారిణిలా సర్వే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా ప్రకారం దక్కాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందు కోసమే ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామని చెప్పాం. రాష్ట్రవ్యాప్తంగా కులగణనతో పాటు సోషల్, ఎకానమిక్, ఎడ్యుకేషన్, పొలిటికల్, ఎంఎ÷-లాయిమెంట్ అంశాలపై సర్వే చేస్తాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిని, అన్ని కులాలు, ఆర్థిక స్థితిగతలపై సర్వే నిర్వహిస్తాం. ఈ సర్వే ద్వారా సంపదను అన్ని వర్గాలకు జనాభా దమాషా ప్రకారం ఎలా పంచాలన్న దానిపై ప్రణాళికలు తయారు చేస్తాం. సామాజిక ఆర్థిక రాజకీయ మార్పునకు పునాదిగా తెలంగాణ మారబోతుందని భట్టి తెలిపారు.

## ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

బీఆర్ఎస్ వాళ్ళను ఉద్యమాలకు పిలిస్తే మీరే నష్టపోతారన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఎంతో కొంత క్రిడిబులిటీ కలిగిన నాయకులని.. అయితే కేటీఆర్ అహంకారి అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తమాషాలు మానేయాలని హితవుపలికారు. ప్రధాని గురించి కూడా ఏకవచనంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించిన డబ్బు వల్లే అహంకారం పెరిగిందని.. ఆయన కళ్ళు నెత్తికెక్కాయంటూ విరుచుకుపడ్డారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. " కేటీఆర్ గత చరిత్ర ఏంటి.. గతంలో నీవు మీ నాన్న చేసిన వ్యాపారం ఏంటి. ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి. కేటీఆర్‌కు రాజ్‌భవన్ అంటే గౌరవం లేదు. కేటీఆర్ ఆయనకి ఆయనే మలేసియా పారిపోయాడు అని ప్రచారం చేసుకున్నాడు. నీవు మలేషియా పారిపోయావ్ అనేది ఎంత నిజమో... రాజ్‌భవన్ వేదికగా నీ మీద కుట్ర జరిగింది అనేది అంతే నిజం అయ్యి ఉండొచ్చు. బీజేపీలోకి హరీష్ రావు వస్తానంటే తీసుకోవడం ... నా ఒక్కడి నిర్ణయం కాదు. మాది ఏక్ నిరంజన్ పార్టీ కాదు ... పార్టీలో అంతా కలిసి నిర్ణయం తీసుకోవాలి" అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

## కెటిఆర్‌కు మతి భ్రమించింది

కంపెనీకి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా రెడ్ కార్పెట్ వేశారో.. తెలంగాణ , దేశ వ్యాప్తంగా ప్రజలంతా గమనించారని.. ఆ వ్యాపారాలు చేసే సంస్థలు గమనించాయన్నారు. ఏ కంపెనీనైనా బ్లాక్ లిస్టులో పెట్టేందుకు అర్హులైతే ప్రభుత్వం తప్పకుండా బ్లాక్ లిస్టులో పెడుతుందని స్పష్టం చేశారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే క్లాజ్ తెలుసు, చట్టం ఏంటో తెలుసు.. అంత అమాయకంగా ఇక్కడ ఎవ్వరు లేరని.. తనతో సహా చట్టం విషయంలో ఎవరికి చుట్టాలు ఉండరని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడు పెట్టని విధంగా.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు కోసం రూ.72 వేల కోట్ల బ్జడెట్ పెట్టామని గుర్తు చేశారు. గత పదేళ్లు రాచరిక పరిపాలన చేసిన పెద్దలు.. అది పీకుతాం, ఇది పీకుతాం ప్రభుత్వాన్ని కూలుస్తాం అంటు ప్రగల్భాలు పలుకుతున్నారని ఘాటు విమర్శలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో కక్ష్య పూరిత రాజకీయాలు చేయమని చెప్పారు. రాష్ట్రంలో ఏ రైతుకు ఇబ్బంది లేకుండా పంట మొత్తం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఒక్క అడుగు కూడా వెనక్కి వేయబోదని అన్నారు. గత పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ చేయలేనిది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు మంచి సూచనలు చేస్తే ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో వంచన

రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు సామాజిక న్యాయం గురించి మాట్లాడటం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఈ మేరకు రాష్ట్ర భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.'రాహుల్ గాంధీ ముందు వారి తాత, ముత్తాతలచరిత్ర తెలుసుకోవాలన్నారు. చరిత్ర తెలుసుకొని బడుగు బలహీనర్గాలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ చరిత్ర రేవంత్ రెడ్డికి తెలియదు. కులాల ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించవద్దని అప్పట్లోనే రాష్ట్రాలకు నెహ్రూ లేఖలు రాశారు. బీసీల అభ్యున్నతి కోసం అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎటువంటి బీసీ కమిషన్ ఏర్పాటు చేయలేదు. మండల కమిషన్‌ను ఇందిరాగాంధీ పక్కన పెట్టారు. కుల ఆధారిత రిజర్వేషన్ల వల్ల దేశం బాగుపడదని రాజీవ్ గాంధీ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల ఎనలేని ప్రేమ ఒలక బోస్తున్నారు. అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ రిజర్వేషన్లు ఎత్తివేస్తామని చెప్పి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## నరసింహ స్వామి దగ్గరికి సీఎం రేవంత్ రెడ్డి మోకాళ్ల యాత్ర చేయాలి

### బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి

హైదరాబాద్ : పాదయాత్ర కాదు ముందు యాదగిరి నరసింహ స్వామి దగ్గరికి సీఎం రేవంత్ రెడ్డి మోకాళ్ల యాత్ర చేయాలని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి సూచించారు. రేవంత్ రెడ్డి చేసేది పాదయాత్ర కాదు పాపపు యాత్ర, ప్రాయశ్చిత్త యాత్ర, పశ్చాత్తాప యాత్ర అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో తెలంగాణ ప్రజలకు ప్రతినిధిగా ఉంటూ ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తానని రైతులకు హామీ ఇస్తూ.. ఏకంగా లక్ష్మీనరసింహ స్వామి మీద ఒట్టేశారని ఏనుగుల రాకేశ్ రెడ్డి గుర్తుచేశారు. రాజ్యాన్ని పాలించే రాజు ఒట్టేసే మాట తప్పితే ఆ ప్రభావం, దైవాగ్రహం ప్రజల మీద పడుతుందని చెప్పారు. అందుకే, తెలంగాణలో గత వర్షాకాలం వర్షాలు ఆలస్యంగా పడ్డాయని అన్నారు. ములుగు అడవులు కూడా ఎన్నడూ జరగని విధంగా విధ్వంసమయ్యాయని.. ధామగుండంలో చెట్లు పోతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ నాశనమైందని.. రియల్ ఎస్టేట్ రంగం, వ్యాపారాలు, కొనుగోలు అమ్మకాలు ఎక్కడిక్కడ ఆగిపోయాయని.. మార్కెట్లో రూపాయి తిరిగే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. మూసీ పుట్టిన వికారాబాద్‌లో అడవులు ధ్వంసం చేసి.. మూసీ ప్రవహించే హైదరాబాద్‌లో ఇల్లు కూలగొట్టి వలిగొండలో పాదయాత్ర చేస్తావా అని రేవంత్ రెడ్డిపై ఏనుగుల రాకేశ్ రెడ్డి మండిపడ్డారు. అయినా పాదయాత్ర చేయాల్సింది రైతుల కల్లాల కాడికి, ఛిద్రమైన మా పోచంపల్లి చేనేతల మగ్గాల కాడికి, నిత్యం ఆసుపత్రుల పాలవుతున్న మా గురుకుల విద్యార్థుల దగ్గరకు అని అన్నారు. ప్రజల మద్దతు ఉంటే మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఎందుకు అక్రమంగా అరెస్టు చేస్తున్నావని ప్రశ్నించారు. ప్రజలు నిలదీస్తారని ఈ కథలు పడుతున్నావ్.. దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా పాదయాత్ర చేయాలని డిమాండ్ చేశారు.

# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

## మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి శ్రీకారం

వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ పాదయాత్ర చేపట్టారు. సంగెం నుంచి భీమలింగం వరకు 2.5 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు. స్థానిక రైతుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. భీమలింగం నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి ఈ పాదయాత్ర సాగనుంది. వలిగొండ మండలం సంగెం భీమలింగం కత్వాలో భీమలింగానికి అభిషేకం చేసి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. బోట్‌లోకి దిగి మూసీ కాలుష్య జలాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు సీఎం వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు. యాదాద్రి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన మొదలైంది. ఇందులో భాగంగా కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనార సింహుడిని దర్శించుకుని సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర సాగనుంది. మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇటీవల మూసీకి సంబంధించి బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడే బీఆర్ఎస్ నేతలు మూసీ పునరుజ్జీవనం కోసం ప్రయత్నాలు చేయడం, మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకంగా ప్రాజెక్టు కోసం డిజైన్ కూడా చేశారు. మూసీ సుందరీకరణపై సూచనలు ఇవ్వాలని.. అంతేకానీ ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. మూసీ మురికిలో ఉండేందుకు ప్రజలు ఎవరూ సుముఖంగా లేరని అన్నారు. అక్కడున్న వారికి న్యాయం చేసేందుకు సూచనలు ఇవ్వాలని.. అంతే కానీ ఆందోళనలు చేయడం తగదన్నారు. ప్రజలంతా మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాడపల్లి నుంచి తాను చేస్తున్న పాదయాత్రకు కలిసి రావాలని.. నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలుసుకుందామని సవాల్ విసిరారు. అనట్లుగానే ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను చేసేందుకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. అయితే మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. వలిగొండ మండలంలో పలువురు ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీశ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ పలువురు ప్రముఖులు అభినందనల జల్లు కురిపిస్తున్నారు.

## కనీసం ఒక్కరోజైనా నిర్బంధాలు లేకుండా పాలించండి

చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన సీఎం పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదని విమర్శించారు. ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన కారణం కదా అని ప్రశ్నించారు. పాదయాత్ర కాదు, పాప పరిహారయాత్ర చేసినా మీ కాంగ్రెస్ పార్టీ పాపం పోదన్నారు. . పేదల గూడు కూల్చింది ఒక దగ్గర, పాదయాత్ర చేసేది మరొక దగ్గరని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర చేస్తారా అని నిలదీశారు. దమ్ముంటే.. హైదరాబాద్ నుంచి పాద యాత్ర మొదలు పెట్టాలని సవాల్ విసిరారు. మీ పాదయాత్రకు ప్రజల మద్దతే ఉండి ఉంటే, ఈ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీ 11 నెలల పాలనే కాదు, మీ పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగుతుండడం దురదృష్టకరమంటూ విమర్శించారు. అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అసెంబ్లీకి వెళ్లని వారు రాజీనామా చేయండి

### జగన్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన షర్మిల

### ప్రజలు ఎన్నుకున్నది అసెంబ్లీకి వెళ్లడానికే అని స్పష్టీకరణ

మచిలీపట్నం : అసెంబ్లీకి వెళ్లనివారు ఎవరైనా రాజీనామా చేయాల్సిందేనని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ అయినా, వైకాపా ఎమ్మెల్యేలైనా రాజీనామా చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేలుగా గెలిచాక అసెంబ్లీకి వెళ్లమంటే కుదరదని అన్నారు. ప్రజలు ఎన్నుకున్నది అసెంబ్లీకి వెళ్లాలని కానీ, ఇంట్లో కూర్చోవడానికి కాదన్నారు. ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని వైకాపా అధినేత జగన్ ప్రకటించడంపై షర్మిల తీవ్రంగా స్పందించారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో ఉండటం ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే అసెంబ్లీకి వెళ్లి ఏం మాట్లాడగలం అని జగన్ మాట్లాడిన విషయం తెలిసిందే. అసెంబ్లీకి వెళ్లకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వాన్ని మీడియా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. ఈ విషయంలో జగన్ తీరును షర్మిల తీవ్రంగా పరిగణించారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైఎస్ఆర్‌సీప చీఫ్ జగన్ తీసుకున్న నిర్ణయంపై షర్మిల విమర్శలు గుప్పించారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేని వారు రాజీనామా చేయాలన్నారు. జగన్ అయినా ఎమ్మెల్యేలు అయినా అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని ఆ హోదా లేకపోవడం వల్ల మాట్లాడేందుకు మైక్ ఇవ్వరని వైసీపీ చీఫ్ జగన్ అంటున్నారు. అందు వల్ల అసెంబ్లీకి వెళ్లినా ప్రయోజనం ఉండదని అందుకే తాము వెళ్లబోవడం లేదన్నారు. మీడియానే మాకు స్పీకర్ అని.. మీడియా ముదే తాము తమ వాదన వినిపిస్తామని జగన్ స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నంత సేపు తాము తమ వాదన మీడియా ముందు వినిపిస్తామని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఈ కారణంగా ఆయనను ప్రధాన ప్రతిపక్ష నేతగా అర్హత సాధించలేదు. సంప్రదాయంగా పది శాతం అసెంబ్లీ సీట్లను గెల్చుకున్న వారికి ప్రధాన ప్రతిపక్ష నేత హోదా ఇస్తారు. రెండు కన్నా ఎక్కువ పార్టీలు అలా గెల్చుకుని ఉంటే ఎక్కువ సీట్లు గెల్చుకున్న వారికి ఇస్తారు. వైసీపీకి పది శాతం అసెంబ్లీ సీట్లు రాకపోవడంతో ప్రధాన ప్రతిపక్ష నేత హోదా సాంకేతికరంగా రాలేదు. అయితే స్పీకర్ విచక్షణాధికారం ప్రకారం ఇవ్వొచ్చు. కానీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈ లోపు వైఎస్ జగన్ తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వడం లేదని హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. దానిపై విచారణ వాయిదా పడింది. మాములుగా అయితే ఆయన వైసీపీ పక్ష నేత జగనేనని ఆయన ప్రతిపక్ష పార్టీనే కాబట్టి ప్రతిపక్ష నేతేనని కాదని ఎవరూ అనడం లేదని అంటున్నారు. అసెంబ్లీలో ఎన్డీఏ కూటమితో పాటు ఒక్క వైసీపీ మాత్రమే ఉంది. అందుకే మాట్లాడేందుకు సమయం వస్తుందని జగన్ అసెంబ్లీకి రావాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు కూడా ఆహ్వానిస్తున్నారు. కానీ గత అసెంబ్లీలో జరిగిన పరిణామాలను బట్టి అసెంబ్లీకి హాజరైతే తమనూ అవమానిస్తారని వైసీపీ ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. జగన్ హాజరు కాకపోతే ఎమ్మెల్యేలను అయినా పంపితే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లు ఉంటుందని కొంత మంది వాదిస్తున్నారు. కానీ జగన మాత్రం.. అసెంబ్లీకి హాజరయ్యేది లేదని చెబుతున్నారు. బహుశా.. ఐదేళ్ల పాటు వారు హాజరు కాకపోతే.. నిబంధనల ప్రకారం వరుసగా మూడు సెషన్లకు హాజరు కాకపోతే అనర్హతా వేటు వేసే అధికారం స్పీకర్ కు ఉంటుంది.

## సమగ్ర సర్వేతో సామాజిక వివక్ష రూపుమాపు

### మాజీ ఎంపీ వి.హనుమంతరావు

హైదరాబాద్ : హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక వివక్షను రూపుమాపేందుకు దోహదపడుతుందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. సమ గ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో బాగ్‌అంబర్‌పేటలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. హనుమంత రావుతో పాటు అంబర్‌పేట కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ సి. రోహిణ్‌రెడ్డి హాజరై క్షీరాభిషేకం చేశారు. అలాగే, అంబర్‌పేట డీఎంసీ మారుతి దివాకర్ ఆధ్వర్యం లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొని ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. అనంతరం వి.హనుమంత రావు మాట్లాడుతూ, జనాభాకు అనుగుణంగా రాజ్యాంగ ఫలాలు అన్ని కులాలకు అందాలంటే సమగ్ర కులగణన జరగాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావించిందన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి చేత ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. తర్వాత దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఈ సర్వేను నిర్వహించేలా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. రోహిణ్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరిగే సర్వేలో ప్రజలందరూ పాల్గొనే విధంగా కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శంబుల శ్రీకాంత్‌గౌడ్, ఖైర తాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్, మాజీ కార్పొరేటర్లు రాంబాబు, పుల్లా నారాయణ స్వామి, పులిజగన్, గరిగంటి శ్రీదేవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.'దమ్ముందా ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ను ఆయన ఈస్టిండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసివేయడానికి..? దమ్ముందా లేదా..?' అంటూ ప్రశ్నలు సంధించారు. 'సీఎం అయ్యి ఉండి మేఘాకు గులాంగిరీ చేస్తున్నావా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ

హైదరాబాద్ : తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అనంతరం కేసు విచారణను 11వ తేదీకి వాయిదా వేవారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పులను మోహన్‌రావు చదివి వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసింది.

## బీజేపీ తీరుతో దేశం సర్వనాశనం

సిమ్లా : కేంద్రంలోని బీజేపీ సర్కారు తీరుపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ తీరువల్ల దేశం సర్వనాశనం అయ్యిందన్నారు. మణిపూర్ గురించి చెప్పాలంటే మణిపూర్‌ను వాళ్లు (బీజేపీ) పూర్తిగా తగులబెట్టారని విమర్శించారు. ఇప్పటికీ మణిపూర్ పాలకులు బీజేపీని తగులబెడుతూనే ఉన్నారని మండిపడ్డారు. మణిపూర్‌లో రోజుల తరబడి హింస చెలరేగినా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. కనీసం దేశ ప్రధాన మంత్రి కూడా మణిపూర్‌ను సందర్శించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని రాష్ట్రాలు తిరుగుతున్న ప్రధాని మణిపూర్‌కు వెళ్లడం లేదంటే.. మణిపూర్ అంత దుస్థితిలో మరో రాష్ట్రం లేదని బీజేపీ ఒప్పుకున్నట్లేనని రాహుల్ అన్నారు. బీజేపీ వ్యవహారశైలివల్లే మణిపూర్ కొన్ని నెలలపాటు నిప్పుల కొలిమిలా రగిలిపోయిందని అన్నారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ సిమ్‌దెగాలో ఏర్పాటు చేసిన సభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. జార?ండ్‌లో ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

కేవలం షో చేయడానికే కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పుస్తకాన్ని జేబుల్లో పెట్టుకొని తిరుగుతుంటారని ఎద్దేవా చేశారు. తన నాయకత్వంలో ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామన్న మోదీ.. తద్వారా 'ఒకే దేశం-ఒకే రాజ్యాంగం' స్ఫూర్తి వాస్తవిక రూపం దాల్చిందని తెలిపారు.

## నిరుద్యోగులపై సైబర్ నేరగాళ్ల వల

బలవంతంగా సైబర్ క్రైమ్ నేరాలు చేయాలని బలవంతం చేస్తారు. ఈ క్రమంలోనే ఓ బాధితుడు చిక్కుకోగా అతడి నుండి అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సిరిసిల్లకు చెందిన ఓ యువకుడిని ఉద్యోగం పేరిట ఆ ముఠా కంబోడియా పంపింది. కంబోడియా చేరుకోగానే చైనాకు చెందిన సైబర్ క్రైమ్ ముఠాలకు యువకుడిని అప్పజెప్పారు. ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, వీసాఫీజు అంటూ కంబోడియాకు పంపేముందు ఆ ముఠా యువకుడి నుండి లక్ష నలభై వేలు వసూలు చేసింది. అయితే, కంబోడియా చేరుకోగానే యువకుడి వద్ద పాస్ పోర్టును లాక్కుని సైబర్ నేరాలు చేయాలంటూ ఒత్తిడి తెచ్చారు. దీంతో ఆ బాధిత యువకుడు తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. సిరిసిల్లకు చెందిన యువకుడి తల్లి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు యూపీకి చెందిన సదకత్ ఖాన్ ను అరెస్ట్ చేశారు. ఈ ముఠా బారిన సుమారు 500 నుండి 600 మంది చిక్కుకున్నట్లు సమాచారం.

## కంపెనీ లా ట్రిబ్యునల్‌లో సరస్వతీ పవర్ కేసు

### విచారణను ఎన్‌సీఎల్‌టీ డిసెంబర్ 13వ తేదీకి వాయిదా

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌లో సరస్వతీ పవర్ కేసుకు సంబంధించి జగన్ పిటిషన్‌పై విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేయడానికి విజయమ్మ, షర్మిల తరఫు న్యాయవాది సమయం కోరారు. విచారణను ఎన్‌సీఎల్‌టీ డిసెంబర్ 13వ తేదీకి వాయిదా వేసింది. సరస్వతీ పవర్ కంపెనీలో షేర్ల బదిలీపై జగన్ ఎన్‌సీఎల్‌టీలో ఇటీవల పిటిషన్ వేశారు. తనకు తెలియ కుండా తల్లి, సోదరి అక్రమంగా షేర్లు బదిలీ చేసుకున్నారని అందులో పేర్కొన్నారు. విజయమ్మ, షర్మిల, జనార్దన్‌రెడ్డిని ప్రతివాదులుగా చేర్చారు. షేర్ల బదిలీ ఫారాలు, ఇతర డాక్యుమెంట్లు ఏమీ సమర్పించ కుండానే తమ పేర్ల మీదకు మార్చుకున్నారని జగన్ చెప్పారు. జగన్, భారతి, క్లాసిక్ రియాల్టీ పేరిట షేర్లు కొనసాగేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. 51.01 శాతం షేర్లను యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# సంపాదకీయం

## విద్యా,వైద్య రంగాలపై నిర్లక్ష్యం తగదు !

అందరికీ ఉచిత విద్య, వైద్యం అన్నది ఎండమావిగానే మారుతోంది. ఈ రంగాలపై బడ్జెట్ కేటాయింపులు పెంచి బలోపేతం చేద్దామన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి ఉండడం లేదు. అదితెలంగాణ కావచ్చు, ఎపి కావచ్చు..విద్యావైద్యరంగాలను అంటరానివిగా చూస్తున్నారు. ఈ రెండు రంగాల బలోపేతంతో వ్యవస్థను మార్చవచ్చు. ప్రజల్లో సామాజిక పరివర్తన తీసుకుని రావచ్చు. కానీ ఏ ప్రభుత్వం కూడా అలా చేయడం లేదు. సర్కార్ బళ్ల గొప్పదనం గురించి పదేపదే చెబుతున్న సిఎం రేవత్రెడ్డి ఇందుకు తగ్గట్లుగా అడుగులు వేయడం లేదు. మేధావులను సంప్రదించడం లేదు. ప్రజలతో చర్చించడం లేదు. గురుకులాల వల్ల తల్లి దండ్రుల ప్రేమకు పిల్లలు దూరం అవుతున్నారంటున్న సిఎం రేవంత్ వీటిని మార్చే అవకాశం ఉన్నా అలా  చేయడం లేదు. నిజానికి గతంలో ఉజ్వలంగా వెలిగిన ప్రభుత్వ స్కూళ్లు ఎందుకు వట్టి పోతున్నాయో పట్టించుకోవడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఒకనడా గ్రామాల వైద్య సేవలను తీర్చేవి. కానీ ఇప్పుడవి కనుమరుగు అయ్యాయి. ప్రతి గ్రామంలో స్కూళ్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తే తప్ప గ్రామాలు బలపడవు. అందిరికి, విద్య, ఆరోగ్యం అందడం లేదని ప్రభుత్వం గుర్తించడం లేదు. పాఠశాలలను అన్నరకాలుగా బలోపేతం చేసి, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు అయితే ఏ సమస్యా రాదు. స్కూళ్లను అన్ని విధాలుగా పటిష్టం చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 28 సమీకృత గురుకులాల ఏర్పాటు పథకం ద్వారా విద్యారంగం బలోపేతం అవుతుందన్న మాటల్లో నిజం లేదు. పాఠశాల స్థాయిలో విద్యను బలోపేతం చేయడం మాని ఇలాంటి గురుకులాలతో అందరికీ విద్యను అందచేయడం సాధ్యం కాదు. ఓ రకంగా చెప్పాలంటే ప్రభుత్వం అందరికీ సమాన విద్య అనే బాధ్యతల నుంచి వైదొలగడంగానే చూడాలి. కేవలం ఈ గురుకులాలతో కాంట్రాక్టర్లను బతికించడం తప్ప మరోటి కాదు. అవే డబ్బులతో గ్రామాల్లో ఉన్న స్కూళ్లను పరిశుభ్రంగా ఉంచుతూ వసతులు కల్పిస్తే అంతకు మించిన సౌకర్యాలు అక్కర్లేదు. ఇంచుమించు గత పదేళ్లుగా కేసీఆర్ అనుసరించిన సామాజిక గురుకులాలకు రేవంత్ ప్రవేశ పెడుతున్న పథాకానికి పెద్దగా తేడాలేదు. గత పదేళ్ళుగా గురుకులాల పేరుతో కేసీఆర్ చేసిన విద్యారంగ విధ్వంసానికి పాల్పడ్డారు. గురుకులాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ప్రచారార్భాటాలతో మభ్య పెట్టారు. వాటి ఫలితమే ఇప్పుడు చూస్తున్న సమస్యలు. గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ మొదలు అన్ని సమస్యలు కెసిఆర్ ప్రభుత్వం కారణంగా చెప్పుకోవాలి. తొలుత కేసీఆర్ కేజీ టూ పీజీ అంటూ ఊదరగొట్టారు. ప్రచారం చేసి తుస్సుమనిపించారు. ఈ క్రమంలో అసలు విద్యను పక్కనపెట్టి కుల ప్రాతిపదికన గురుకులాల ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కులాల వారి విద్య వల్ల పిల్లల్లో విభేదాలు రావడం సహజంగానే ఉన్నాయి. కులమతాలకు అతీతంగా అందరికీ విద్య అన్నది కేవలం పాఠశాలల ద్వారానే సాధ్యం. దీనిపై ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టడం లేదు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కూడా నేటికీ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు గ్రామాల్లోకి చొచ్చుకు వచ్చాయి. ఊరూరా కాన్వెంట్ స్కూళ్లకు పంపడం అలవాటు చేసుకున్నారు. మరోపక్క గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని నియమించి సరైన విద్యా సామర్థ్యాలు అందించడంలో విఫలం కావడం కారణంగా అవి కూడా కళ తప్పాయి. మరోపక్క ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సంఖ్యలో విద్యార్థులు లేక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తరగతి గదుల్లో కాలక్షేపం చేసే పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితిని గతంలో విమర్శించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అయినా దృష్టి పెట్టలేదు. గ్రామాల్లో ఉన్న బడుల్లో సౌకర్యాలు కల్పించి, విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాల్సిందిపోయి, ఈ సమీకృత గురుకులాల ఆలోచన చేయడం ద్వారా మొత్తం వ్యవస్థనే ధ్వంసం చేస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పేరుతో ఏవో వేళ్ళ మీద లెక్కపెట్టే పాఠశాలల్ని ప్రారంభించి అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో వంచన చేస్తున్నారు.  ప్రభుత్వ నిర్ణయాలతో విద్యారంగం మరీ కుదేలవడం ఖాయం. పెద్ద సంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మూతపడడానికి ఇవి తోడ్పడతాయి.  విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడిచేందుకే పాలక పక్షాలు ఇలాంటి కసరత్తులు అన్నీ చేస్తున్నాయన్న భావన కలుగుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీల మూలంగా గ్రామీణ పేదలు, మురికి వాడల ప్రజలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి ఎందరికి న్యాయం జరుగుతుందీ అనేది ప్రశ్నార్థకమే!? మెరిట్ ప్రాతిపదికన ఏ కొద్దిమందికో అంతర్జాతీయ ప్రమాణాల భ్రమలో విద్యను అందిస్తామని చెప్పి మెజారిటీ వర్గాలకు అన్యాయం చేయడమే జరుగుతుంది. లక్షలాది సంఖ్యలో ఉన్న ప్రభుత్వ విద్యార్థులను గాలికొదిలి తెలివైన వారిని కొందరిని ఎంపిక చేసి మరింత మెరుగైనవారిగా మారుద్దామన్న ప్రయత్నాలు మాత్రం జరుగుతాయి.  కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మారుస్తామని ప్రకటనలు ఇచ్చారు. ఆ మేరకు నిబద్ధత కలిగిన ఆకునూరి మురళి లాంటి మాజీ ఐఏఎస్ అధికారిని చైర్మన్గా, తెలంగాణా రాష్ట్రంలో విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న మేధావులను కమిటీ సభ్యులుగా విద్యా సలహా మండలిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతవరకు బాగానే ఉంది. మరి ఆ కమిటీ సిపార్స్ లేకుండా  విద్యార్థుల సంఖ్యను ఎలా పెంచగలుగు తుందన్నది చెప్పాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పద్దితో నడవడం మాని, ప్రజలకు అవసరపడే, అందుబాటులో ఉండే స్కూళ్లను బలోపేతం చేయాలి. అలాగే ఆరోగ్యశ్రీతో పనిలేకుండా వైద్యరంగాన్ని బలోపేతం చేయాలి. అప్పుడే సంకల్పం నెరవేరుతుంది.

# నిజాయితీ కొరవడుతున్న కేసులు




### అసలు దోషులను పట్టించుకోని బిజెపి ప్రభుత్వం

న్యూఢిల్లీ : రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు కొనసాగుతున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయలేదని అంటున్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలోనే ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీల్లో ఆందోళన చెందుతున్నాయి.  పొంగులేటి, గ్రంధి శ్రీనివాస్ లాంటి వారిని తప్ప పెద్ద తలకాలయ జోలికి వెళ్లడం లేదు. దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ప్రత్యేకహోదా కోసం నిలదీసినందుకు ఇడి తనను వేధిస్తోందంటూ  గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఏకంగా రాజకీయాలకు గుడ్బై చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించేవారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయితే, నేరం రుజువై శిక్ష పడింది మాత్రం కేవలం 10 మందికి మాత్రమే! గడిచిన 18 ఏళ్లలో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఏ) కింద 5,422 మందిపై ఇడి కేసులు పెట్టి దర్యాప్తు చేయగా, 23మందికి మాత్రమే శిక్ష పడింది. ఇది కేవలం 0.5శాతం మాత్రమే!  దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణంగానే అంతా ఇడి అంటే భయపడుతున్నారు.    ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది.

# బంగ్లాదేశ్లో మైనార్టీ హిందువుల రక్షణ

### తక్షణ చర్యలు తీసుకునేలా ఒత్తిడి పెంచాలి

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్  హిందువుల పరిస్థితులపై  ప్రభుత్వం, ఇక్కడి విపక్ష నేతలు పెద్దగా స్పందించడం లేదు. అక్కడ హిందువుల తమపై దాడులకు నిరసనగా ఇటీవల వరుసగా ర్యాలీలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత్లో చీమ చిటుక్కుమన్నా మైనార్టీల గురించి ప్రస్తావించే ప్రపంచ దేశాలు, కమ్యూనిస్టులు కూడా స్పందించడం లేదు. బంగ్లాదేశ్ లో ఇటీవల హింసాత్మక ఘటనలకు బలైన వారి చిత్రాలు హృదయ విదారకంగా ఉన్నాయన్నారు. బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ప్రదీప్ భౌమిక్ను పగటి వెలుగులో క్రూరంగా హ్యాకింగ్ చేయడం నుంచి హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం వరకు మైనారిటీలను దారుణంగా చంపడం, హిందూ మైనారిటీలపై క్రైస్తవులు, బౌద్ధులపై హింసను లక్ష్యంగా చేసుకోవడం వరకు,అహ్మదీయులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. బంగ్లాదేశ్లో తక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. శాంతి భద్రతలను పునరుద్ధరించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి హెచ్చరికలు చేయాలి. బంగ్లాదేశ్లోని మైనారిటీలు, హిందువులందరికీ భద్రత, భద్రతతో పాటు స్థిరత్వం కోసం భారత్ ఒత్తిడి పెంచాలి. బంగ్లాదేశ్లో హిందువుల ఆలయాలు, ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడిని నిరసిస్తూ ఢాకా, తదితర ప్రాంతాల్లో  వేలాదిమంది హిందువులు ఆందోళనలు నిర్వహించారు.  మైనారిటీలను వేధిస్తున్నవారిపై విచారణ వేగవంతానికి ప్రత్యేక ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో 10 శాతం సీట్లను మైనారిటీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మరోవైపు బంగ్లాదేశ్లో హిందువులపై హింసాత్మక దాడులు పెరగడాన్ని నిరసిస్తూ  ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్ష భవనం వైట్హౌస్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వివిధ మానవహక్కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద కూడా  ఆందోళన నిర్వహించారు. కాగా, దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్ని బంగ్లాదేశ్ తాత్కాలిక నేత మొహమ్మద్ యూనస్ ఖండించారు. హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులను కాపాడవలసిందిగా యువతను కోరారు.

# బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

భువనగిరి : ముఖ్యమంత్రిని అడ్డుకుంటారనే అనుమానంతో బీబీనగర్, వలిగొండ, యాదగిరిగుట్ట, ఆలేరు, చిట్యాల మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని ఆలేరులో హౌస్ అరెస్టు చేశారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అదుపులోకి తీసుకున్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని హైదరాబాద్లోని ఆయన నివాసంలో, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. వలిగొండ, సంగెంలో వందలాది మంది పోలీసులను మోహరించారు. కాగా, పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ ఖండించింది. నాయకులు, కార్యకర్తలను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది. కాగా, సీఎం రేవంత్రెడ్డి రోడ్డు మార్గాన్ని వదిలి, హెలికాప్టర్లో పాదయాత్రకు సిద్ధమయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామం నుంచి పాదయాత్రగా బయలుదేరి భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించే విధంగా రూట్మ్యాప్ను రూపొందించారు. పాదయాత్ర మార్గమధ్యంలో ఆయనకు ఎవరెవరు వంగి దండాలు పెట్టాలి, మెడలో ఎవరు దండలు వేయాలి, హారతులు ఎవరు పట్టాలి, పార్టీ కార్యకర్తల గుంపులు ఎక్కడెక్కడ నిలబడి జై కొట్టాలి.. అనే అంశాలపై ముందస్తుగానే పకడ్బందీ ప్లాన్ చేశారు. ఎంపిక చేసిన రైతులు మాత్రమే ముఖ్యమంత్రితో మాట్లాడేందుకు వీలుగా సమావేశ స్థలాన్ని సిద్ధంచేసి పెట్టినట్టు తెలసింది. రైతు సమావేశంలో సీఎంను ఏఏ ప్రశ్నలు అడగాలనే దాని మీద ఓ ఎంపీ సమక్షంలో ఇప్పటికే వారికి శిక్షణ ఇచ్చినట్టు తెలుస్తున్నది. పతిపక్షాల ఆరోపణలు తిప్పికొట్టడానికి మూసీ పరీవాహక ప్రాంతం వెంట పాదయాత్ర చేస్తానని తొలుత సీఎం రేవంత్రెడ్డి ప్రకటించారు. పాదయాత్ర కుదింపు సీఎం రేవంత్రెడ్డి శుక్రవారం తన పుట్టినరోజును పురస్కరించుకొని అదేరోజున మూసీ ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తానని తొలుత ప్రకటించారు. సంగెం గ్రామం నుంచి మూసీ పరీవాహక ప్రాంతంలో పాదయాత్ర చేస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.


# రెండు గంటలు ట్రాఫిక్ల్లోనే

### అయినా పదినిమిషాల్లో ఫుడ్ డెలివరీ

బెంగళూరు : మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇక్కడ కిలోమీటరు దూరానికి గంటల తరబడి రోడ్లపైనే పడిగాపులు కాయాల్సి వస్తుంది. దీంతో ప్రజలు తమ ట్రాఫిక్ కష్టాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంటారు. అలా, ఇటీవలే ఓ నెటిజన్ బెంగళూరు ట్రాఫిక్కు సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. అర్పిత్ అరోరా అనే నెటిజన్ ఈనెల 5న ఎక్స్లో ఓ ట్వీట్ పెట్టాడు. దాదాపు రెండు గంటల పాటు తాను ట్రాఫిక్లో ఇరుక్కుపోయినట్లు చెప్పారు. అయితే ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. పీక్ ట్రాఫిక్ ఫుడ్ డెలివరీకి మాత్రం ఎలాంటి ఆటంకం కలిగించకపోవడం. రెండు గంటల పాటు ట్రాఫిక్లో ఇరుక్కుపోయిన అతడు.. అక్కడి నుంచే ఫుడ్ ఆర్డర్ చేయగా 10 నిమిషాల్లోనే డెలివరీ అయినట్లు చెప్పారు. అయితే, ఫుడ్ తినడం అయిపోయినా కూడా ట్రాఫిక్ మాత్రం ముందుకు కదలడం లేదంటూ తన పోస్ట్లో పేర్కొన్నారు. ప్రస్తుతం అతడి ట్వీట్ నెట్టింట వైరల్గా మారింది. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. 'బెంగళూరు మహానగరంలోనే ఇలాంటివి సాధ్యం' అంటూ చమత్కరిస్తున్నారు.  కాగా, సిలికాన్ వ్యాలీగా పేరుగాంచిన బెంగళూరు మహానగరంలో ట్రాఫిక్ కష్టాల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. రోజురోజుకూ నగరం లో ట్రాఫిక్ పెరిగిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, పాఠశాల, కళాశా లలకు వెళ్లే విద్యార్థుల బాధలు వర్ణనాతీతం. ప్రపంచంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే నగరాల్లో బెంగళూరుది రెండో స్థానం. ఇక్కడ 2–3 కిలోమీటర్ల ప్రయాణానికే గంటల సమయం పడుతోంది. పని మీద బయటకు వెళ్లాలంటనే ట్రాఫిక్ బారులను చూసి పౌరులు బెంబేలెత్తిపోతున్నారు. నగరంలో ట్రాఫిక్ కష్టాలకు అద్దం పట్టే ఘటనలు ఇప్పటికే సోషల్ మీడియాలో అనేకం వెలుగులోకి వచ్చాయి. సుదీర్ఘ ట్రాఫిక్ జామ్ను తప్పించు కునేందుకు అనేకమంది నగర వాసులు మెట్రో రైలు వంటి పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ను అనుసరిస్తున్నారు. నగరంలోని 95 శాతం మంది వాహనాల యజమానులు కూడా ఇదే చెబుతున్నారని పలు స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన సర్వేలో వెల్లడైంది.

# సత్యానిష్ఠే..ఏకైక మార్గం

'భావనమే' జీవనం. జీవ దేహం కేవలం ఒక ఉపకరణం. ఇంద్రియ గ్రహణం, ప్రజ్ఞ, ఉద్వేగాలు, అభ్యాసం, అస్తిత్వరూపం, నిర్ణయాలు, పట్టుదల, అనుభూతి విస్తృతి.. అన్నీ భావప్రపంచమే. అయితే .. ఈ భావప్రపంచం సత్య, శాంత, స్పష్ట సమర్థతతో, సుసంస్కారంతో సాగాలంటే.. శరీరం సంతులిత సమర్థతతో పనిచేస్తూ ఆరోగ్యంగా ఉండటం అత్యవసరం. కానీ, తగినంత ఆరోగ్యంగా ఉన్నవారిలో కూడా చాలావరకు భావప్రపంచం సమర్థతతో పనిచేయకపోవడం కీలకమైన సమస్య. అందులోనూ అధికారం, ధనం, విద్య (మేధస్సు) ఉన్నవారిలో ఈ దోషం ఉండటం సమాజానికి ప్రబలమైన సమస్య. భావప్రపంచాన్ని సంస్కార బలంతో నడుపగలిగింది సదా 'సత్యనిష్ఠ'. సత్యజీవనం.. విద్య. అసత్య జీవనం.. అవిద్య. దైనందిన మానవ జీవనం సత్యాసత్యాల 'మిశ్రమం'. 'సమానతా భావమయమైన' సరళ జీవనం, సమష్టి శాంతి, నిర్భయత, ఆరోగ్యం, కృషి, పరస్పర ఆదరణ, ఆధ్యాత్మిక సాధన, సంతృప్తి, ఆనందా నుభవం ఇవన్నీ అనివార్యంగా సత్యాన్ని ఆశ్రయించి సాగుతుంటాయి. 'ఆధిక్యతాభావమయమైన' సంపద్గత జీవనం, కాంక్ష , ప్రకృతిశోషణ, ఘర్షణ, హననం, ఆక్రమణ, ప్రాణ నష్టం, భయం ఇవి అసత్యాన్ని ఆశ్ర యించి సాగుతాయి. మానవ 'జీవితాన్ని శాసించవలసిన సత్యాలు.



ఆధ్యాత్మికం

# సింగరేణి ఉద్యోగుల మధ్య సీఎం జన్మదిన వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం 2,3 డివిజన్ల లోని ఓసీపీ.1,3 ప్రాజెక్ట్ ల ఐఎన్టియూసి సభ్యులు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రాజెక్ట్ ల కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకల్లో యూనియన్ నాయకులు ముఖ్యమంత్రి జన్మదిన కేక్ లు కట్ చేసి, స్వీట్లు పంచారు. అంతే కాకుండా, ఓసీపీ.1 ప్రాజక్ట్ లో యూనియన్ కేంద్ర కమిటీ, జీఎం కమిటీ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్ స్థానిక ఉద్యోగులందరికీ టీ, అల్పాహారం ఉచితంగా పంపిణీ చేయించారు. ఇక ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, కనీస వేతనాల కమిటీ చైర్మన్, ఐఎన్టియూసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు జన్మదిన వేడుకలు కార్మికుల మధ్యలో నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి గని కార్మికుల సంక్షేమం కోరకు పనిచేస్తూ.. దసరా కానుకగా కాంటాక్ట్ కార్మికులకు కూడా రూ. 5000 లను బోనస్ ప్రకటించిన ఘనత ఆయనదేమన్నారు. అలాగే సింగరేణి రీజియన్లలో కమ్యూనిటీ క్వాటర్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు. ఇక వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో యూనియన్ నాయకులు ఎం.డి.అక్రమ్, బి.శంకర్ నాయక్, వాసంశెట్టి మార్కండేయ, దశరథం, సి.హెచ్.ప్రసాద్, కృష్ణ, కొంగర రవీందర్, ఎ.రాజయ్య, కొలిపాక సారయ్య, మాదుగుల ప్రభాకర్ రెడ్డి, తోకలప్రవీణ్ రెడ్డి, రాచర్ల వినయ్, పాసర్తి రాజన్న, తిరుమలేష్, రంగు దిలీప్, జహీరుద్దీన్, ఉదయ్, గంధం శ్రీనివాసు, ఒద్ది శంకర్, బాల అంకూస్, తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ అరాచక పాలనకు చరమ గీతం పాడిన ఘనత రేవంత్ రెడ్డిదే

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ చౌరస్తా వద్ద శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలు మానకొండూర్ నియోజకవర్గస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేశారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..... కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నిర్బంధ పాలన కొనసాగించారని, అలాంటి అరాచక పాలనకు చరమ గీతం పాడించిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాజకీయాల్లో ఎదురైన ఎన్నో సవాళ్లను తనకున్న శక్తి సామర్థ్యాలతో ఎదుర్కొని, కేసులకు ఏ మాత్రం బెదరకుండా ధైర్యంతో ప్రత్యర్థులను మట్టికరిపించి ఏకంగా రాష్ట్రానికే ముఖ్యమంత్రి అయ్యాడని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కొనియాడారు. రేవంత్ రెడ్డి విలక్షణమైన వ్యక్తిత్వం, చిన్న వయసులోనే రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని, సమస్యల పట్ల పరిపూర్ణమైన అవగాహన ఉండి, తెలియని విషయాన్ని తెలుసుకోవాలన్న జిజ్ఞాస రేవంత్ రెడ్డిలో మెండుగా ఉంటుందని, వివిధ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని, తడబాటు లేకుండా చెప్పగలగడం రేవంత్ రెడ్డికే సొంతమని, ముఖ్యమంత్రిగా ఎన్నికై తొలి పుట్టిన రోజు జరుపుకుంటున్న సందర్భంగా



రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తన స్వగ్రామం మానకొండూర్ మండలం పచ్చునూర్ లోని తన వ్యవసాయ క్షేత్రంలో వరినారుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖచిత్రాన్ని రూపొందించిన రూపకర్తలు అజయ్,చందులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఘనంగా సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా సెల్ కో-ఆర్డినేటర్ పెట్టం నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి, పార్టీ నాయకులు చెన్నబోయిన రవి, కె.మల్లేశం, రమేశ్, శ్రీకాంత్, బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, పోలు రాము, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, మాచర్ల అంజయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మార్క నర్సయ్య, ఆశిక్ పాషా, రజాక్ అబ్దుల్, ఎండీ హసన్, టి.శ్రీనివాస్, ఎ.కుమార్. జి.తిరుపతి, రాయమల్లు తిదితరులు పాల్గొన్నారు.

# అన్నారం పాఠశాలను సందర్శించిన ఎన్ఏఎస్ పరిశీలనా బృందం

**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 3,6,9వ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఎన్ఏఎస్ పరీక్షకు సంబంధించి దేశవ్యాప్తంగా డిసెంబర్ 4న నిర్వహించే మాక్ పరీక్ష 3 నిర్వహణ పరిశీలనలో భాగంగా ఎన్ఏఎస్ జిల్లా పరిశీలనా బృందం శుక్రవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అకాడమీక్ కో-ఆర్డినేటర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులకు అభ్యసనా సామర్థ్యం, అవగాహన ఎంతవరకు ఉందని తెలుసుకోవడానికి, రాబోయే కాలంలో విద్యా విధానంలో మార్పులు చేర్పులు చేయడానికి ఈ పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్ఏఎస్ పరీక్షకు విద్యార్థుల్ని పూర్తిస్థాయిలో సిద్దం చేయాలని ఈ పరీక్ష తర్వాత విద్యార్థులకు తప్పకుండా పరీక్ష పత్రాన్ని మొత్తం అవగాహన కల్పిస్తూ సబ్జెక్టులో ఇలాంటి ప్రశ్నలను విద్యార్థులకు అందజేస్తూ



ఎన్ఏఎస్ పరీక్షలో తెలంగాణా రాష్ట్రస్థానాన్ని ఉన్నత స్థానంలో నిలపడానికి ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఏఎస్ జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి,డిసిఈబి కార్యదర్శి స్వదేశీ కుమార్, జి సి డి ఓ కృపా రాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శనం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

ధర్మపురి నవంబర్ 8, (ది క్రైమ్ న్యూస్): రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవాలయంలో రేవంత్ రెడ్డి పేరు మీద అర్చన మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక నంది విగ్రహం వద్ద మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు %చీ=×% రామడుగు శివకుమార్ల సహకారంతో ధర్మపురి పట్టణానికి చెందిన రెండు నిరుపేద కుటుంబాలైన ఉత్తెం రమేష్, సోదరి వివాహానికి 15 వేల రూపాయలు మరియు వీరవేని మమత వివాహానికి 10వేల రూపాయలు అదే విధంగా ధర్మపురి మండలం కమలపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి గంగాధర్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి 10 వేల రూపాయల చొప్పున మొత్తంగా 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణాధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, జక్కు రవీందర్, రమేష్, పవన్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాలుగు జిల్లాల పరిధిలో ఉన్న పట్టభద్రులు పెద్ద ఎత్తున ఓటర్ నమోదు చేసుకున్న వారందరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు:సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్ టౌన్, నవంబర్8(ది క్రైమ్ న్యూస్)** పూడూరు లో పలు విద్యాసంస్థలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ప్రచారం సందర్భంగా మాజీ మేయర్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ నాలుగు జిల్లాల పరిధిలో ఉన్నటువంటి పట్టభద్రులందరూ పెద్దఎత్తున తమ ఓట్లు నామోదు చేసుకున్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలకు వచ్చే నాయకుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. ఎందుకంటే ఈరోజు కొందరు కేవలం తమ వ్యాపారాల కోసం మాత్రమే రాజకీయలకు వస్తున్నారు కానీ నేను మాత్రం విద్యార్థి దశనుండి పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్నాను కౌన్సిలర్గా, కార్పోరేటర్ గా, మేయర్ ఎప్పుడూ అవకాశం వచ్చిన ప్రజలకు దగ్గర ఉండి వారికి కావల్సిన మౌలిక వసతుల కల్పన కోసం పని చేశానని వారు అన్నారు. కరీంనగర్ ప్రజల కోసం రూపాయి పథకాలు రూపొందించడం జరిగిందని వారు అన్నారు. ఇప్పుడు నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఈ నాలుగు జిల్లాలో ఉన్న పట్టభద్రులకు కేవలం ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ పథకం తీసుకువస్తాను అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా నాయకురాలు స్రవంతి, 0పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరిగే విధంగా చూడాలి



**కరీంనగర్, నవంబర్8(ది క్రైమ్ న్యూస్)**


ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎటువంటి అవంతరాలకు, అక్రమాలకు తావు లేకుండా కొనుగోళు సక్రమంగా జరిగే విధంగా చూడాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అధికారులకు సూచించారు. కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లి నగునూర్ గ్రామాల మధ్య ఐ.కి.పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని,సెంటర్లలో వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పద్దెనిమిది వేల కోట్లతో రుణమాఫీ చేశామని రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని నరేందర్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అనంతరం అక్కడే రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిపారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి కేక్ కోసి రైతులకు నాయకులకు పంచి పెట్టారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మూల రవీందర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ మెతుకు శ్యాంసుందర్ రెడ్డి,కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్,కాషెట్టి శ్రీనివాస్,మూల ప్రభాకర్ రెడ్డి,మూల రాజిరెడ్డి,జంగపెళ్లి మల్లయ్య,ఆరెల్లి చంద్రయ్య గౌడ్,మూల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే తెల్లం



**చర్ల,(ది క్రైమ్ న్యూస్)** రాష్ట్ర మత్స్య అభివృద్ధి పథకం ద్వారా తెలంగాణ ప్రభుత్వం 100% రాయితీ ద్వారా పంపిణీ చేసిన చేప పిల్లలను శుక్రవారం మండలంలోని పెద మిడిసిలేరు పంచాయతీ పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టు లో ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు చేతుల మీదుగా విడుదల చేశారు.దాదాపు మూడు రకాలకు చెందిన బొచ్చె 163500,రోహు 204375 ,మ్రిగాల 40875 మొత్తం 4 08750 చేప పిల్లలను తాలిపేరు లో వదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న మత్స్యకార సభ్యులు ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశంతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మహమ్మద్ ఇంతియాజ్ ఖాన్,తాహశీల్దార్ శ్రీనివాస్ రావు,ఎం పి డి వో ఈదయ్య,ఎంపీవో హజ్రత్ వలీ,ఫీల్డ్ అసిస్టెంట్ కోటేశ్వరరావు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి డివిజన్ అధికారికి సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ ఎస్.ఓ.టూ.జీఎం గా బాధ్యతలు చేపట్టిన ఎం.రాముడు ను శుక్రవారం మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (ఎం.వి.టీ.సి) సిబ్బంది ఘన సన్మానంతో స్వాగతం పలికారు. ఉదయం ఆయన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసిన ట్రైనింగ్ సెంటర్ అధికారులు, సూపర్ వైజర్లు ఎస్.ఓ.టూ.జీఎం కు శాలువా కప్పి, పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. అభినందించిన వారిలో వి.టీ.సి మేనేజర్ మురలీ కృష్ణ, ఇన్ స్ట్రక్టర్లు నాగెల్లి సాంబయ్య, ఉప్పుల మహేష్, కె.సతీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ తిరుపతి లు ఉన్నారు.

# దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

- నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు - హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ,మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు - స్వయంగా ఇంటింటికీ వెళ్లి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్

**హుజరాబాద్ నవంబర్ 8 (ది క్రైమ్ న్యూస్) :** రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు హుజురాబాద్ నియోజ కవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన,అనంతరం జమ్మికుంట పట్టణంలోని సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన వ్యక్తి సిఎం రేవంత్ రెడ్డి అని,దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి సమగ్ర కులగణ సర్వేను నిర్వహించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని,ఆరు గ్యారంటీల అమలు ద్వారా ప్రజలకు మరింత చేరువై,సేవ చేస్తూ దమ్మున్న నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.అలాగే ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మండలంలోని పలు గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.కష్టకాలంలో మాకు అండగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఘనంగా సీనియర్ నేత, గొట్టిముక్కల పద్మారావు జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి నవంబర్ 08 (ది క్రైమ్ న్యూస్):
ప్రముఖ సినీ నిర్మాత కూకట్‌పల్లి నియోజకవర్గం సీనియర్ నేత, గొట్టిముక్కల పద్మారావు జన్మదిన వేడుకలు కూకట్‌పల్లి వివేకానందనగర్ లోని ఆయన నివాసం వద్ద అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువులు, పలువురు నేతలు, అభిమానులు పద్మారావు ను కలిసి పూల బొకేలు అందించి, శాలువాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని బాణసంచా కాల్చుతూ, కేరింతలు కొడుతూ ఆనందోత్సాహాల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం తన జన్మదినాన్ని పురస్కరించుకుని పద్మారావు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అంబటి రాంబాబు, అఖిల్, ఆదిరథ్, జగన్, షహనూర్, శివ, కుమార్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## నాగం పేటలో ఘోర రోడ్డు ప్రమాదం...

**జమ్మికుంట నవంబర్ 8 (ది క్రైమ్ న్యూస్) :**జమ్మికుంట మండలం నాగంపేట గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన చెంచు రమేష్,అతని స్నేహితుడి తో కలిసి అవసరం నిమిత్తం జమ్మికుంట వచ్చి తిరిగి స్వగ్రామం వెళ్లే క్రమంలో జమ్మికుంట మండలం నాగంపేట గ్రామం వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనన్ని ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలైన చెంచు రమేష్ అనే యువకుడు సంఘటన స్థలంలోనే మృతిచెందగా.అతని స్నేహితుడికి తీవ్ర గాయాలు కావడంతో అతనిని అంబులెన్స్ లో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ముత్తారం.నవంబర్.08.(ది క్రైమ్ న్యూస్):**ముత్తారం మండలంలోని ఓడేదు గ్రామ వెంకటేశ్వరపల్లెకు చెందిన చుంచు రమేష్,తాడవేన చంద్రమౌళి ఇద్దరు ద్విచక్ర వాహనం పై అవసర నిమిత్తం జమ్మికుంట పట్టణానికి వెళ్లి పని ముగించుకొని వస్తుండగా జమ్మికుంట మండలం నాగంపేట గ్రామ సమీపంలో రహదారిపై వెళ్తున్నా ట్రాలీని వెనుక భాగంలో ద్విచక్ర వాహనం ఢీ కొట్టగా చుంచు రమేష్(34) అక్కడికక్కడే మృతి చెందగా తాడవేనా చంద్రమౌళి తీవ్ర గాయలపాలయ్యాడు. చంద్రమౌళిని వెంటనే స్థానిక జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు వరంగల్ ఎంజీఎంకు తరలించారు.మృతుడికి భార్య,కుమారుడు,కూతురు ఉన్నారు.



## ప్రభుత్వ నిషేధిత అంబర్, గుట్కా ప్యాకెట్లు పట్టివేత సిఐ హరికృష్ణ.



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ )**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని పోలీసులకు నమ్మదగిన సమాచారం మేరకు మండల కేంద్రంలోని చీరాల రమేష్, వేముల వీరస్వామి అను వారి ఇద్దరి కిరాణా షాపుల నుండి ప్రభుత్వ నిషేధిత అంబర్, గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నారని సమాచారం మేరకు వారి కిరాణా షాపుల్లో తనిఖీ చేయగా చేరాల రమేష్ ,వేముల వీరస్వామి వారి కిరాణా షాప్ వద్ద నుండి 7865 రూపాయల విలువగల ప్రభుత్వ నిషేధిత అంబర్, గుట్కాలు లభించగా వారిపై కేసు నమోదు చేయడమైనది. ఈ కార్యక్రమంలో సిఐ హరికృష్ణతో పాటు ఎస్సై వీరభద్రరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

### దళిత బంధు రెండో విడత నిధులు
## మీ చేతుల్లోకే తెచ్చే బాధ్యత పాడి కౌశిక్ రెడ్డిది

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని శుక్రవారం విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం మీడియా కన్వీనర్ మాట్ల దినేష్ మాట్లాడుతూ దళిత బంధు రెండో విడత నిధులు దళితుల చేతుల్లోకి తెచ్చే బాధ్యత హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీసుకున్నాడు, రేపు ఉదయం 10 గంటలకు హుజురాబాద్ పట్టణంలోని పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద ఉంటున్నాడు, కాబట్టి దళితులు అందరూ దళిత బంధు రెండో విడత నిధుల న్యాయం కోసం ఒక అడుగు ముందుకు వెళు తున్నాడు... కావున దళితులందరూ పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్దకు రేపు దళితులు అందరూ కదలిరండి.....ఈ రెండో దళిత బంధు భరోసా మనకు మాత్రమే కాదు కాబట్టి మన పిల్లల భవిష్యత్తుకు కాబట్టి దయచేసి దళితులు అందరూ దళిత బంధు రానివారు రేపు పాడి కౌశిక్ రెడ్డి ఇంటి దగ్గరకు వచ్చి దరఖాస్తులు ఇవ్వవలసిందిగా హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ మీడియా కన్వీనర్ మాట్ల దినేష్ కోరుకుంటున్నాను.



## కాలనీలో సీఎం జన్మదిన వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ 16వ డివిజన్ లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సాయంత్రం జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ బీసి జల్లా అధ్యక్షులు యాదగిరి తిరుపతి ముఖ్య అతిథిగా పాల్గొని సీఎం జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనివాస్, ఆరేల్లి ప్రశాంత్, కోదురుపాక నిఖిల్, చినుముల అవినాశ్, మసూద్ ఆలీ బేగ్, అనీల్, శ్రీకాంత్, సందీప్, శ్రావణ్, సుమిత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ )**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని శుక్రవారం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కూడలి వద్ద కేక్ కట్ చేసి బాంబులు కాల్చి ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మారేపల్లి మహేష్ కుమార్, మండెడ్డుల నాగరాజ్, పూసల గణేష్, తాళ్ళ శ్రీధర్, శ్రీనివాస్ మిల్కూరు, ఎల్తూరి ప్రసాద్, అలుగు చంద్రమౌళి, సత్యపాల్, సముద్రాల సదయ్య, చుక్కయ్య, సంపత్, సన్నీ, హరీష్, మొదలైనవారు పాల్గొనడం జరిగింది



## మండలవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.మానకొండూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నందగిరి రవీంద్ర చారి మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి పరిపాలన విధానాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం




మానకొండూర్(ది క్రైం న్యూస్ ): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు "న్యాయ విజ్ఞాన సదస్సు" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్, న్యాయవాది తణుకు మహేష్ విద్యార్థులకు న్యాయపరమైన అంశాలపై, వివిధ రకాల చట్టాలు, భ్రూణ హత్యలు, బాల్యవివాహాలు, పి ఓ ఎస్ సి ఓ, యాంటీ ర్యాగింగ్ మొదలగు అంశాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మధుసూదనా చారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### యత్రికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి :సిఐ. రాం నర్సింహారెడ్డి



ధర్మపురి నవంబర్ 8, (ది క్రైమ్ న్యూస్): ధర్మపురి పుణ్య క్షేత్రంకు వచ్చే యత్రికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ధర్మపురి సిఐ. రాం నర్సింహారెడ్డి అన్నారు. ధర్మపురి పట్టణ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పరిసర ప్రాంతం లో గల దుకాణాల యజమానులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పరిసర ప్రాంతంలో యత్రికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోడ్డుపైకి వారి దుకాణ సామాన్లు రాకుండా అలాగే ధర్మపురి పుణ్యక్షేత్రం కు వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలని సిఐ పేర్కొన్నారు. అలాగే మున్సిపల్ సిబ్బంది గీచిన గీతలు లో తమ యొక్క దుకాణ సామాన్లు మరియు సీసీ కెమెరాలకు అడ్డుగా ఉన్న తమ యొక్క దుకాణ పరదాలను తొలగించాలని ధర్మపురి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నర్సింహారెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ వారికి తగు సూచనలు చేశారు. దానికి దుకాణ యజమానులు కూడా స్పందించి ధర్మపురి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలియజేసిన విధంగా సూచనలను పాటిస్తామని తెలిపారు.

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్): కాలనీ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఉదయం స్థానిక వాటర్ టాంక్ చౌరాస్తాలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటీ రాజేష్ సీఎం జన్మదిన కేక్ ను కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు దిగ్విజయంగా అమలు కొనసాగుతుందని, తద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోతుందన్నారు. ఇందులో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పించన్లు ప్రతి ఒక్క పెద కుటుంబానికి అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో ఈ ప్రాంతానికి పవర్ ప్లాంట్ మంజూరు తో పాటు, రుడాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రాజిరెడ్డి, ఎండీ.అక్రమ్, బి.శంకర్ నాయక్, ఎస్.శంకర్, యాదగిరి తిరుపతి, దేవనపల్లి చక్రపాణి, లక్ష్మణరావు, ఇరికీ రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై అక్రమ నిర్మాణాలు చేపట్టరాదు

## - మేమున్నది జమ్మికుంట పట్టణ అభివృద్ధి కొరకు
## - నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఉపేక్షించము
## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట నవంబర్ 8 (ది క్రైమ్ న్యూస్) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించమని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో అక్రమంగా తాత్కాలిక షెడ్ నిర్మించి రోడ్డు స్థలాన్ని అక్రమించుకున్నారని దానిపై మున్సిపల్ అధికారులు పలుమార్లు చెప్పిన స్థానిక ప్రజా ప్రతినిధి మున్సిపల్ ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని వినాయక చవితి, దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలకు షెడ్ లను ఏర్పాటు చేసుకున్నారని, నవరాత్రి ఉత్సవాలకు తాత్కాలిక షెడ్ వేసుకోవడం సబబే, కానీ రొడ్డును ఆక్రమించి షెడ్ కట్టుకోవడం సరైనది కాదని కమిషనర్ అయాజ్ అన్నారు. స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేయగా షెడ్ లు పాడవకుండా తొలగించాలని ఇన్ని రోజులు అవకాశం ఇచ్చామని తొందర్లోనే షెడ్ ను తొలగిస్తామని కమిషనర్ అన్నారు. నిరాధార ఆరోపణలు చేయకుండా ఆధారాలతో అవినీతి నిరోధక శాఖకు సమాచారం ఇవ్వవచ్చునని, లేదా తన దృష్టికి తీసుకోవచ్చిన చర్య తీసుకుంటానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట టి పి ఎస్ ప్రదీప్ కుమార్, శ్రీధర్, పాషా, సిబ్బంది ఉన్నారు.

## టెట్ పరీక్ష ఫీజు పెంపు విషయంలోప్రభుత్వం పునరాలోచన చేయాలి...

### - బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్..



**కరీంనగర్ టౌన్, నవంబర్8(ది క్రైమ్ న్యూస్)** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంవిడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ సందర్భంగా పరీక్షా ఫీజు రుసుం ను భారీగా పెంచిందని, ఇది సమంజసం కాదని, పరీక్షా ఫీజు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా టెట్ పరీక్ష షెడ్యూల్ కోసం అభ్యర్థులు నిరీక్షిస్తున్నారని, ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన పరీక్ష ఫీజులను పెంచి అభ్యర్థులను ఇబ్బంది గురి చేయడం భావ్యం కాదన్నారు. లక్షలాదిమంది నిరుపేద అభ్యర్థులు పెంచిన పరీక్ష రుసుమును చెల్లించలేని స్థితి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరీక్షా ఫీజు విషయంలో పునరాలోచన చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు..



**జమ్మికుంట నవంబర్ 8 (ది క్రైమ్ న్యూస్)**
స్థానిక గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు నుండి తమ నాయకుడు రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అమలు ధ్యేయంగా అహర్నిశలు కష్టపడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిపే దిశగా అడుగులు వేస్తున్న తమ నాయకుడు రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని సుభిక్షం చేయాలని వారు ఆకర్షించారు. అనంతరం కేక్ కట్ చేసి నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు దేశిని కోటీ, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, మొలుగూరి సదయ్య, గూడెపు సారంగపాణి, పుల్లూరి సదానందం, పూదరి రేణుక శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకి అంతరాయం


### వినియోగదారులు సహకరించాలని కోరిన ఏ డి ఇ



ఎండపల్లి, నవంబర్ 08(ది క్రైమ్ న్యూస్ ): జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట, ఎండపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్ లల్లో శనివారం మరమ్మతుల కారణంగా విధ్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడనున్నట్లు ధర్మపురి ఇంచార్జి ఏ డి ఇ సీ%శీ%దూరు శర్మ ఓ ప్రకటనలో తెలిపారు.గుల్లకోట ఉదయం 9గంటల నుండి 1గంట వరకు, ఎండపల్లి మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందాని తెలిపారు. కావున విధ్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

## ఎన్ ఎస్ యు ఐ మాజీ జిల్లా కో-ఆర్డినేటర్ పర్లపల్లి నాగరాజు, మైసా మహేందర్



**జమ్మికుంట నవంబర్ 8 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ ఎస్ యు ఐ మాజీ జిల్లా కో-ఆర్డినేటర్ పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి దళిత బంధు పథకాన్ని అమలు చేయడంలొ టిఆర్ఎస్ పార్టీ అప్పుడున్నటువంటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం లో ఒక చిల్లర రాజకీయాలకు తెరలేపి దళిత బంధు రెండో విడత రెండో విడత రాకుండా అడ్డుపడి అధికారులను భయభ్రాంతులకు గురిచేసి వారి పని వారు చేసుకోకుండా వారిని నానా ఇబ్బందులకు గురిచేసి దళితుల నోట్లో మట్టి కొట్టాడు దళిత బంధు రెండో విడత అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యేగా పోటీ చేసి నేను గెలిస్తేనే రెండో విడత దళిత బంద్ వస్తుంది అని దళిత నాయకులకు కార్యకర్తలకు సోదరులకు ఎరవేసి ఆయన మాటలు చెప్పి మమ్మల్ని నమ్మించి దళిత బంధు ఇప్పిస్తానని చెప్పింది వాస్తవం కాదా. అంతే కాకుండా నాకు ఓటు వేయకపోతే నేను నా భార్య బిడ్డతో సచ్చిపోతా అని బెదిరించి సానుభూతి ఓట్లతో గెలిచినా నువ్ మా నాయకుల పైన విమర్శలు చేపియడం సిగ్గుచేటు అని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్ లో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని గతంలో అనేక దుర్వినియోగలకు చోటుచేసుకుంది కాబట్టి ఈ పథకాన్ని నేరుగా లబ్ధిదారులకే చేకూరేలా మధ్యలో ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా అమలు చేయాలని మా యొక్క ప్రజా పాలన ప్రభుత్వం కంకనం కట్టుకుని పనిచేస్తుంది. దళిత బంధు పథకం పై హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విడుదల వొడితల ప్రణవ్ అతి త్వరలోనే దళిత బంధు నేరుగా దళారీ వ్యవస్థ లేకుండా లబ్ధిదారులకు అందజేస్తామని నిన్న హామీ ఇవ్వడం జరిగింది. దీన్ని జీర్ణించుకోలేని కొందరు దళారులు కౌశిక్ రెడ్డి చెంచాలు తక్షణమే ఒక ప్రెస్ మీట్ పెట్టి మా వొడితల ప్రణవ్ గురించి చిల్లర మల్లర మాటలు మాట్లాడుతున్నారు నోరు అదుపులో పెట్టుకొని ముందు వెనుక చూసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు పత్తి కృష్ణ రెడ్డి పైన లేనిపోని ఆరోపణలు చేస్తూ నాయకుల దగ్గర పాడి కౌశిక్ రెడ్డి దగ్గర మెప్పు పొందే విధంగా పర్లపెల్లి రమేష్ నోటికి ఎలా వస్తే

అలా మాట్లాడడం వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు నువ్వు గతంలో ఒక సర్పంచ్ గా గెలిచావు అప్పుడు మీ పరిస్థితి ఏంది ఇప్పుడు నీ పరిస్థితిలో మాకు తెలుసు మీ సర్పంచ్ పదవి ముగిసిన తర్వాత వచ్చిన ఎన్నికలలో మీ తల్లి గారు వార్డు సభ్యురాలుగా పోటీ చేస్తే ఒకే ఒక ఓటు వచ్చిన విషయం మర్చిపోయావా మళ్లీ ఐదు సంవత్సరాల తర్వాత వచ్చిన ఎన్నికలలో మీ సతీమణి సర్పంచ్ గా పోటీ చేస్తే 1884 ఓట్లు పూలైతే కేవలం 54 ఓట్లు మాత్రమే వచ్చినాయి అనే విషయం మర్చిపోయావా అదే కాకుండా విలేకరులకు ఇచ్చినటువంటి నివేశ స్థలాలలో నువ్వు రెండు ప్లాట్లు ఆక్రమించుకొని ఇల్లు కట్టుకున్నావ్ అంతేకాకుండా గత రెండు నెలల క్రితం మరొక మరొక రెండు ప్లాట్లు కబ్జా చేసినా నువ్వు కబ్జాల గురించి వసూళ్ల గురించి మాట్లాడే అర్హత నీకుందా ఇదే పని పెట్టుకొని వొడితల ప్రణవ్ గురించి, పత్తి క్రిష్ణ రెడ్డి గురించి తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మీరు ఆరోపణలు చేస్తున్నారో మీకు దమ్ముంటే ఆధారాలతో చూపించండి దానికి మేము కట్టుబడి ఉంటాం, ఇంకోసారి ఇదేవిధంగా చిల్లరగాళ్లతో ప్రెస్ మీట్ లు పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులను గాని కార్యకర్తలను గాని విమర్శిస్తే సహించేది లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా మాజీ కో-ఆర్డినేటర్ పర్లపల్లి నాగరాజు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాచపల్లి రమేష్, మైస మహేందర్, దొగ్గల భాస్కర్, పాతకాల అనిల్, కౌన్సిలర్ కుదాడి రాజయ్య, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య, దొడ్డ శ్రీకాంత్, చంచల శ్రీనివాస్, పంజాల అజయ్, పాతకల రమేష్, మోలుగురి రమేష్, గంగారపు మహేష్, మోలుగురి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

## పట్ట భద్రుల-ఉపాధ్యాయ ఎన్నికలలో అన్ని పార్టీలు బీసీలకే కేటాయించాలి - బిసి సంక్షేమ సంఘం డిమాండ్



**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ త్వరలో జరిగే పట్టభద్రులు-ఉపాధ్యాయ నియోజవర్గాలకు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలు బిసి అభ్యర్థులకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు..గత అసెంబ్లీ - పార్లమెంట్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు అర్థబలం, అంగ బలం అంటూ అగ్రకులాలకు కేటాయించారు. అన్ని పార్టీలు అదే పనిగా బీసీలకు అన్యాయం చేస్తూ పోతే సహించేది లేదని అన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ జనాభా ప్రకారము సామాజిక వర్గానికి వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలి. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా బీసీల వాటా బీసీలకు ఇవ్వలేదు. ఇంకా ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. బి.సి.లకు ఏ రంగంలో కూడా న్యాయం జరగడం లేదు. రాజకీయ రంగంలో బి.సి ల ప్రాతి నిద్యం 14శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వార తెలిసింది. బి.సి.లకు రాజకీయ రంగంలో 76 సంవత్సరాల బి.సి ల ప్రాతినిధ్యం సర్వే చేసి లెక్కించగా, 14 శాతం దాటలేదంటే బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగరంగంలో 9 శాతం, పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ఉన్నత న్యాయ స్థానాలలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాలలో 5 శాతం ప్రాతినిధ్యం లేదంటే చట్ట సభలలో సహా అన్నీ రంగాలలో బి.సి లకు జనాభా ప్రకారం వాటా ఇవ్వవలిసిన ఆవశ్యకతను తెలుపుతుంది. దీని కోసం రాజ్యాంగాన్ని సవరించాలని బి.సి.లు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య హక్కు. స్వాతంత్రం వచ్చినప్పుడు బీసీలకు అసెంబ్లీ, పార్లమెంటుల్లో రిజర్వేషన్లు పెట్టకుండా అన్యాయం చేశారు. ఉద్దేశపూర్వకంగా ఈ కులాలను అణచివేస్తున్నారని విమర్శించారు. 2025 లో సేకరించబోయే జనాభా గణనలో కులాల వారిగా బీసీ జనాభా గణన చేయాలని సమావేశం కోరింది. ఎస్సీ/ఎస్టీల జనాభా ను కులాల వారిగా సేకరిస్తున్నారు. బీసీల జనాభా సేకరించడానికి అభ్యంతరాలు ఏమిటి? చట్టపరమైన, న్యాయపరమైన అవరోధాలు ఏమీ లేవు. పులులు తదితర జంతువుల లెక్కలు ఉన్నాయి. కానీ బిసి జనాభా లెక్కలు చేయాలంటే అనేక అభ్యంతరాలు చెబుతున్నారు. ఈ వైఖరి మార్చుకోకపోతే బీసీలు తిరగబడతారని హెచ్చరించారు. సుప్రీంకోర్టు, హైకోర్టు బి.సి. జనాభా లెక్కలు సేకరించాలని 40 సం%××%రాలుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం బి.సి జనాభా లెక్కలు తీయకుండా బికించి అన్యాయం చేస్తుందని విమర్శించారు. అన్నీ రాజకీయ పార్టీ బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలి. కానీ మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచిపెట్టారు. ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి, ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారు. కానీ మనదేశంలో పీడిత కులాలను ఇంకా అణచి వేయడానికి చూస్తున్నారు తప్ప అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రకారం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు. బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని కోరారు. బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని కోరారు. ఎస్సీ /ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్ట్ ను తీసుకురావాలని కోరారు. ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీంకోర్టు- హైకోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. కేంద్రంలో బి.సి లకు పోస్ట్ మెట్రిక్స్, స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కలలో బి.సి. కులాల వారిగా లెక్కలు సేకరించాలని కోరారు. ఈ డిమాండ్లపై జాతీయ స్థాయి ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, ముద్దం గంగారెడ్డి, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి ఆర్థిక చేయూతను అందిద్దాం .. పూనాటి బాబురావు



**ది క్రైమ్ న్యూస్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి నవంబర్ 08)** ఆపదలో ఉన్న వారికి సహాయం చేసి ఆదుకోవడమే నిజమైన సాహాయమని స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు పూనాటి బాబురావు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల పరిధిలోని చిన్నమునగాల గ్రామానికి చెందిన పారిశుద్య కార్మికుడు నాగుల్ మీరా ఇటీవల గ్రామంలో వీధిలైట్లు వేస్తుండగా కరెంట్ షాక్కు గురై గాయపడిన విషయం విదితమే. ఇట్టి విషయం తెలుసుకున్న స్థానిక, మండల కాంగ్రెస్ నాయకులు పూనాటి బాబురావు వారి సతీమని నరసమ్మ లు ప్రమాద బాదితుడు నాగుల్ మీరాను పరామర్శించి, ధైర్యంచెప్పి, పదివేల రూపాయలు సాయం అందించి, ఆ వెనువెంటనే వారి కూతుర్లు మూల్పురి వేణుగోపాల్ శైలజ, తాతూరి మౌనిక నవీన్ లకు ఫోన్ చేసి విషయం చెప్పగా వారు కూడా మరో పదివేలు రూపాయలు ఫోన్ పే ద్వారా సాయం అందించి దాతృత్వం చాటుకున్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సాయం చేసే ఆదుకోవడమే నిజమైన సాయం అని, అందుకు ప్రతి ఒక్కరు వారి వారి సామర్థ్యం కొలది సాయం చేయడం ద్వారా, వారి కష్టంలో నుండి నుంచి బయటపడేలా చేస్తుందని అందుకు ప్రతి ఒక్కరూ సాయం చేయడం కొరకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాదిత నాగుల్ మీరా మాట్లాడుతూ కష్టంలో ఎవరున్నా సాయం చేసే ఆదుకోవడంలో ముందుండే వ్యక్తి పూనాటి బాబురావు అని కొనియాడి అట్టి వరుసలో నాకు కూడా సాయం అందించి మనోధైర్యాన్ని కల్పించినందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబురావు,షేక్ రఫీ,నాగారపు రాంబాబు, బాదంశెట్టి సంపత్ కుమార్, శివ తదితరులు ఉన్నారు.



# కియారా అద్వానీ హొయలు

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కియారా అద్వానీ. ఈ భామ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు మేకర్స్. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్‌చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# ప్రభాస్‌తో మరో మూడు భారీ సినిమాలు

### అధికారికంగా ప్రకటించిన హొంబలే ఫిల్మ్స్

ప్రభాస్ కెరీర్‌లో బాహుబలి హిట్ తర్వాత కొన్ని రోజులు ఫ్లాప్స్ సతమతయ్యాడు. ఒక్క బ్లాక్ బస్టర్ హిట్ ఇవ్వండి ఎవరైనా అంటూ డార్లింగ్ ఫ్యాన్స్ కసి తీరా కోరుకున్నారు. ఆ క్రమంలోనే వచ్చిన మూవీ 'సలార్'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాటేరమ్మ జాతర చేసి కలెక్షన్ల బ్లడ్ సునామీని సృష్టించింది. తర్వాత ప్రభాస్ 'కల్కి'తో మరో బ్లాక్‌బస్టర్ అందుకొని టాలెంటెడ్ డైరెక్టర్లతో వరుస సినిమాలు చేస్తుండటంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. ఈ ఆనందాన్ని రెట్టింపు చేస్తూ.. 'సలార్' మూవీ నిర్మాతలు అదిరిపోయే అప్డేట్ అందించారు. అది 'సలార్ 2' గురించేమో అని భ్రమపడకండి, అంతకు మించిన అప్డేట్. ఇంతకీ ఆ అప్డేట్ ఏంటంటే.. ప్రభాస్ కెరీర్ కాస్త ఇబ్బందులో ఉన్నపుడు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హొంబలే ఫిల్మ్స్ నిర్మించిన 'సలార్' సినిమా ఎంత రిలీఫ్ ఇచ్చిందో అందరికి తెలిసిందే. అయితే మరోసారి ప్రభాస్ ఫ్యాన్స్‌కి బిగ్ ట్రీట్ ఇవ్వడానికి హొంబలే ఫిల్మ్స్ ఎవరు ఊహించని ప్లాన్ చేసింది. ప్రభాస్‌తో ఏకంగా వరుసగా మూడు సినిమాలు ప్లాన్ చేసింది. ఈ మూడు సినిమాలని 2026, 2027, 2028లలో రిలీజ్ చేయనున్నట్లు అఫీషియల్‌గా ప్రకటించింది. 'సలార్ 2' రిలీజ్‌తో ఈ జర్నీ ప్రారంభం అవుతుందని తెలిపింది.



# ఐటెమ్ సాంగ్‌లో శ్రీలీల

### పుష్ప.2 ఇక రచ్చరచ్చే

తెలుగు ప్రజలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంచైజీ మూవీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ పాటలో ముందు శ్రద్ధాకపూర్‌ను అనుకోగా వర్కవుట్ కాకపోవడంతో శ్రీలీలను తీసుకున్నారని తెలిసిందే. తాజాగా శ్రీలీల సాంగ్ షూట్‌లో జాయిన్ అయిందట. రిలీజ్ డేట్‌ను దృష్టిలో పెట్టుకుని జెట్ స్పీడులో సాంగ్ చిత్రీకరిస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ పాట కోసం వారం రోజుల తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. గుంటూరు కారం తర్వాత చేస్తున్న రెండో పెద్ద సినిమా కావడం శ్రీలీలకు బాగా కలిసొస్తుందని అభిప్రాయపడుతున్నారు ట్రేడ్ పండితులు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# ప్రేక్షకుల ముందుకు ఇడ్లికడైతో ధనుష్

### ఫస్ట్‌లుక్ రిలీజ్

ఈ ఏడాది రాయన్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్న కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో చిత్రం ఇడ్లికడై. ఈ చిత్రం షూటింగ్‌ను సైలెంట్‌గా మొదలు పెట్టి ఇప్పటికే అభిమానులకు సర్‌ప్రైజ్ చేశాడు ధనుష్. 4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తాజాగా సినిమా విడుదల తేదీ ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ మూవీని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. తాటాకుల పైకప్పుతో ఉన్న చిన్న రూం వైపు నడుచుకుంటూ వెళ్తున్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇంతకీ ఈ సారి ఎలాంటి స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మూవీలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తిరు సినిమా తర్వాత ధనుష్, నిత్యమీనన్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.



# ఎవరూ సపోర్టు చేయరు మిమ్మల్ని మీరే నమ్ముకోవాలి : దిల్‌రాజ్

నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వార్తలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్‌గా మారాయి. అయితే యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని వస్తున్న వ్యాఖ్యలపై తాజాగా స్పందించాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. కిరణ్ అబ్బవరం నటించిన తాజా చిత్రం క. ఈ సినిమా దీపావళి కానుకగా విడుదలై మంచి విజయాన్ని అందుకోంది. అయితే ఈ సినిమా సక్సెస్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన దిల్ రాజు ఈ మధ్య యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని అని వస్తున్న వార్తలపై స్పందించాడు. యువ హీరోలకు ఒకటే చెబుతున్న. ఇండస్ట్రీలో మిమ్మల్ని మీరే ప్రూవ్ చేసుకోవాలి. ఎవడో ఎదో అంటున్నాడు అని మీరు భయపడకుడదు. కిరణ్‌కు ప్రతిభ ఉంది కాబట్టే క సినిమాతో ఈరోజు సక్సెస్ అయ్యాడు. మీ దర్శకుల దగ్గర ట్యాలెంట్ ఉంది కాబట్టి సక్సెస్ అయ్యాడు. ఇక్కడ టాలెంట్ మాత్రమే మిమ్మల్ని గుర్తిస్తుంది. మీకు సక్సెస్ వచ్చినప్పుడే మాలాంటి పెద్దలం వచ్చి అభినందిస్తున్నాం. ఈ సినిమా మీది. ఈ జర్నీ మీది. ఎవరో ఎదో చెస్తారు ఇండస్ట్రీలో అంటే ఎవరు ఏం చేయరు. మొన్న నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ అన్నాడు. రారు అమ్మ ఎందుకు వస్తారు. ఎవరి బిజీ వాళ్లది. ఎవరి లైఫ్ వాళ్లది. సినీ ప్రముఖులు వచ్చారా రాలేదా అనేది ముఖ్యం కాదు. నువ్వు ఎలా ప్రేక్షకుల దగ్గరికి నీ సినిమాకు తీసుకెళ్లావు అనేది ముఖ్యం. సో ఎటువంటి అంచనాలను పెట్టుకోకుండా మీరు కష్టపడి సినిమాను తీసి ఈ కంటెంట్‌తో ప్రేక్షకుల దగ్గరికి వెళ్లండి అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com